రాగం: రేవగుప్తి

తాళం: ఖండ చాపు

పురుషోత్తముడ వీవు పురుషాధముడ నేను

ధరలోన నాయందు మంచితనమేది

1. అనంతాపరాధములు అటు నేము సేసేవి

అనంతమైన దయ అది నీది

నిను నెరుగకుండేటి నీచగుణము నాది

నను నెడయకుండే గుణము నీది

2. నేరమింతయు నాది నేరుపింతయు(ను) నీది

సారెకునజ్ఞాని నేను జ్ఞానివి నీవు

యీరీతి శ్రీవేంకటేశ యిట్టే నన్ను నేలితివి

ధారుణిలో నిండెను ప్రతాపము నీది